వేంకటసూర్యారావు, చెలికాని

చినరంగరాయనాటకము

చెన్నపురి, 1923

Record no. 174

Vēṅkaṭasūryārāvu, Celikāni

Cinaraṅgarāyanāṭakamu

Cennapuri, 1923

Record no. 174

Bibliographic Record Target

వేంకటసూర్యరావు, చెలికాని.
చినరంగరాయనాటకము / చెలికాని వేంకటసూర్యరావుచే వ్రాయఁబడియె.- చెన్నపురి :
వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, 1923.
5, (4), 49, 5P. ;17 cm.
Record no. 174

Vēṅkaṭasūryarāvu, Celikāni.
Cinaraṅgarāyanāṭakamu / Celikāni Vēṅkaṭasūryarāvucē vrāyaṁbaḍiye.- Cennapuri : Vāviḷla Rāmasvāmiśāstrulu aṃḍ Sans, 1923.
5, (4), 49, 5P. ;17 cm.
Record no. 174

1 0 1940	30-6-44
[illegible] 1940	6-7-44
[illegible] 1941	5-4-4[illegible]
-10-1941	5-4-47
-12-41	24-12-47
-4-42	29-12-47
0-11-42	
4-5-42	
6-7-42	
-8-42	
-12-42	
7-2-43	
[illegible] 43	
9-3-43	
-10-43	
-1[illegible]-43	
-1-44	

శ్రీ

చినరంగరాయనాటకము.

విజయరాంపురము ఎస్టేటు ప్రొప్రయిటరుగారైన

చెలికాని వేంకటసూర్యారావుచే వ్రాయఁబడియె.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ

ప్రకటితము.

1923

PRINTED
AT THE "VAVILLA" PRESS
MADRAS.—1923.

కవిచారిత్రాదివిషయములు.

ఈచిన్నిపొత్తమును రచించిన శ్రీ చెలికాని వేంకటసూర్యారావుగారు నాకుఁ జిన్ననాఁటిమిత్రులు. వీరియన్వయాదు లేతద్గ్రంథప్రస్తావనయందే వివరింపఁబడి యుండుటచే నవి వేఱుగ నిచ్చట వ్రాయఁబడవయ్యె. వీరు మొదట శ్రీపీఠికాపురవాస్తవ్యులే కాని యిప్పుడు కొండొకవ్యాపారంబున బొబ్బిలిపురంబున నివసించియున్నారు. ఈయనవయస్సిప్పు డించుమించుగ ముప్పదియేండ్లు గలదియైయుండును. వీరికి బాల్యమునుండియు నాంధ్రభాషపైఁగల యభిమానము నిరుపమానము. అయ్యభిమానమే వీరిని 'ఓలేటిపార్వతీశ్వరకవి' గారి నాటకకృతులు రెంటికిని భర్తనుజేసి, యిప్పుడీకృతికిఁ గర్తనుసహితము చేసినది. పద్మనాయకకులజులలోఁ గృతులనందినవారును గృతుల రచించినవారును బలువురుగలరు; కాని కృతిభర్తృత్వము, కృతికర్తృత్వము ననురెండుభాగ్యములును జేకుఱినవారిద్దఱుముగ్గురుమాత్రమే కాన్పించుచున్నారు. అట్టివారిలో వీరొకరై యున్నారు. ఆంధ్రభాషాయోషామణికిఁ జిరకాలమునుండియుఁ బద్మనాయకప్రభువులయవలంబనమే విశేషముగాఁ గలిగియున్నది. ఇందులకు శ్రీపీఠికానగరసంస్థానాధి-

పతులయు, శ్రీ వేంకటగిరిసంస్థానాధినాయకులయు, శ్రీ బొబ్బిలిసంస్థానాధిపులయు, శ్రీజటప్రోలుసంస్థానవిభులయు, నింకను సద్వంశస్థులగు ననేకప్రభువులయు వంశపారంపర్యముగా వచ్చుచున్న యమితాదరణమే దృష్టాంతమని చెప్పవచ్చును. మఱియు నీవెలమవారిలో సాహిత్యసంపన్నులు గాని వారరుదుగా నుందురనుట యతిశయోక్తిగాదు. ఆంధ్రగీర్వాణభాషాభిమానమునకు వీరివంశమే పుట్టినిల్లనుటపునరుక్తియే గదా!

దశవిధరూపకములలో దేనియందును జేరక నాటకలక్షణమునకు వెలియైయున్న యీపుస్తకమునకు నాటకమను పేరిడుట యేలయని పెద్దలాక్షేపింపకుందురుగాక! ఇక్కాలమున బయలువెడలు నాంధ్రనాటకములలో ననేకములు పూర్వనాటకలక్షణములకు వెలిగానే యున్నవి. ఇట్లుండుటకుం గారణము లనేకములు గలవు. ఏతద్విషయముంగూర్చి చర్చించినచో నాచర్చగలగ్రంథ మీగ్రంథమునకంటెం బెద్దదియగు ననుభీతిచే దాని నిప్పటికి విరమించుచున్నాను.

ఈనాటకము చిన్నదేయైనను నిందలికథమాత్రము వీరరసప్రధానమై మిగుల రసవంతమై చారిత్రవిషయ బోధకమై ప్రదర్శనయోగ్యమైయున్నది. ఎట్టివారికైనను గష్టములు గలుగుచుండుననియు, దైవకృపచే నాకష్టములే సుఖములుగా మాఱుచుండుననియు నొకనీతి నీగ్రంథము బోధించుచున్నది.

ఈయన వన్యమృగముల వేటాడుటయందు అసమానప్రజ్ఞగలవాడు. క్రూరవ్యాఘ్రం బొకటియు భల్లూకం బొకటియు విశాఖపట్టణజిల్లాలోని విజయరాంపుర గ్రామప్రజలకు పశువులకు బాధను గలిగించుచుండ తెలిసి రెండుక్రూరమృగంబులను దునుమాడి ప్రజలభయమును దీర్చి విజయరాంపుర యెస్టేటును కొని పాలించుచుండెను.

1916-సం. నడకుదుటి వీరరాజు,

పిఠాపురము.

కథసూచన.

విజయనగరరాజు ఫ్రెంచిబుస్సీని సహాయము దెచ్చుకొని హైదరుజంగునకు లంచమిచ్చుకొని బొబ్బిలిని ముట్టడించి బొబ్బిలిని స్వాధీనము జేసుకొనుటయు తరువాత బొబ్బిలిసర్దారు తాండ్ర పాపయ్య విజయనగరరాజును పొడిచిచంపుటయు అందరకు తెలిసిన సంగతియే అయియున్నది. బొబ్బిలిరాజైన గోపాలకృష్ణరంగారాయుడు యుద్ధములో చనిపోయినతరువాత బొబ్బిలికోటను విజయనగరరాజు మనుమడు చినవిజయరామరాజు స్వాధీనము చేసుకొని బొబ్బిలిరాజు కుమారుడైన చినరంగారాయుని విజయనగరము తీసుకొనిపోవుటయు తిరిగి చినరంగారావు పెద్దవాడైనతరువాత బొబ్బిలికోటను స్వాధీనము చేసుకొనుటయు ఈకథాంశములయి యున్నవి.

ఉపోద్ఘాతము.

ఈకథను అప్పటికాలపుసంగతుల బాగుగ నెఱిఁగిన కొందఱి యభిప్రాయములనుబట్టియుకొన్ని గ్రంథాధారములను బట్టియు వ్రాసితిని. నేను వ్యాకరణాదులను చదువనివాఁడనగుటచే దోషములుండిన అవి తప్పులుగాఁ బట్టకుండుఁడని ప్రాజ్ఞులగువారిని ప్రార్థించెదను.

బొబ్బిలి.
1-8-10

చెలికాని వేంకటసూర్యారావు.

ఇందు వచ్చు పాత్రములు.

చినరంగారావుగారు=బొబ్బిలియుద్ధములో చనిపోయిన గోపాల కృష్ణరంగారాయని పుత్త్రుఁడు.

సీతారాముఁడు, లక్ష్మణుఁడు } చినరంగారావుగారి తండ్రియొద్దనుండి ఆయనను గొలుచుచుండిన సేవకులు.

చినవిజయరామరాజుగారు=తాండ్ర పాపయ్యగారిచే బొబ్బిలి యుద్ధములో హతుండైన పెద్దవిజయరామరాజుగారి మనుమఁడు.

సీతారామరాజు=చినవిజయరామరాజుమంత్రి.

సేవకుఁడు=విజయనగరమువారిభటుఁడు.

ఇరువురు సేవకులు=చాసుర్లకోట జగ్గమాదేవిగారి భటులు.

నైజాము=హైదరాబాదునబాబు.

సర్దార్లు=నైజామువారిసర్దార్లు.

దౌవారికుఁడు=విజయనగరమువారి పారాజవాను.

జగ్గమ్మదేవి=పిఠాపురంరాణి.

శ్రీరామ.

ఇష్టదేవతాప్రార్థన.

చ. హరిసుతు మోసపుచ్చుచు మ♦దాంధత వేదము లెత్తియం
బుధిఁ, బరుగునఁ బోయి డాఁపగనె ♦ బ్రహ్మయు విష్ణునిఁ
జేర నేఁగి యో, సిరిపతి! యంచు సోమకుఁడు ♦ చేసిన దం
తయుఁ జెప్ప మత్స్యమై, శిరమును ద్రుంచి వేదములఁ ♦ జె
చ్చెర ధాతకు నిచ్చి వచ్చి మా,పురమగు బొబ్బిలి న్వెలయు♦
పూజ్యునిఁ గృష్ణునిఁ గొల్తు నెప్పుడున్.

గీ. బొబ్బిలిపురంబులో సుమ్ముఁ ♦ బ్రోచుపొంటె
వేణుగోపాలుఁ డనుపేర ♦ వెలసినట్టి
దేవ! యీాకృతికన్య నీ ♦ దేవిగాఁగఁ
జేకొనుము నన్ను సంతుష్టుఁ ♦ జేయుకొఱకు.

శ్రీ

చినరంగరాయనాటకము.

ప్రస్తావన.

నాంది.

గీ. ధర్మమును నిల్పఁ బదిసార్లు ♦ ధరను బుట్టి
ఖలులఁ దునుమాడి భక్తులఁ ♦ గరుణఁ బ్రోచి
వంతలను దీర్చు శ్రీభక్త ♦ వత్సలుండు
గరుడగమనుండు మిమ్ములఁ ♦ గాచుఁ గాత!

(నాంద్యంతమున సూత్రధారుఁడు సభవారివంకఁ దిరిగి)

ఆహా! నేఁడుగదా నాజన్మస్థానము సార్థకమైనది! పద్మనాయకవంశీయులైన బొబ్బిలిరాజులచరిత్రమును నాటకమాడెడునంతటి భాగ్యముకలిగినందున దైవమును వేనోళ్ల బ్రార్థించుచున్నాఁడను. అట్టి మహావీరులకథను, బొబ్బిలిప్రభువంశస్థులును మహారాజా యనియు కె. సి. ఐ. ఇ. యనియు బిరుదులను దొరతనమువారివలనఁ బొందినవారును ఎక్జిక్యూటివ్ కౌన్సిలుమెంబరును

అయిన మహారాజా వేంకట శ్వేతాచలపతి రంగరాయ ప్రభువరుండు, తన పెద్దకుమారుండైన రాజా వేంకటకుమార కృష్ణరంగారాయ ప్రభువరునితోడను, రెండవకుమారుండైన రామకృష్ణరంగారాయప్రభువరునితోడను మనుమండగు రాజా శ్వేతాచలపతి రామకృష్ణరంగారాయప్రభువరునితోడను, జగజ్జేగీయమానానూనసాహిత్య కలామండితులగు పండితులతోడను, సరసకావ్యరచనానిపుణులగు కవులతోడను, రాజ్యసంరక్షణధురంధరులగు వీరులతోడను "దర్బారుమహాలు" అనుసౌధంబున సింహాసనాసీనుండై యానందవార్ధి నోలలాడుచున్నాఁడు. ఇట్టిసమయంబున వారిపూర్వులప్రఖ్యాతిని బ్రకాశింపఁజేయు నూతనకల్పితంబైన చినరంగారాయనాటకంబు నాడిన బాగుగనుండును. దీనినిగురించి నాప్రేయసితో నాలోచించి చూచెదను. ముం దింట గెలిచిగదా పిదప రచ్చ గెలువవలయును? (తెరవైపునకుఁ జూచి) నటీ! ఇటురమ్ము.

నటి—(ప్రవేశించి) ఆర్యపుత్త్రా! వందనము.

సూత్ర—ఈప్సితార్థసిద్ధిరస్తు.

నటి—నాథా! నన్నింత తొందరగాఁ బిలుచుటకుఁ గారణంబేమి?

సూత్ర—కాంతా! ఇదె చూడుము!

మత్తకోకిల.

కన్నె! నీ విటు వచ్చి చూడుము ♦ కంటి కింపగు నీసభన్
వన్నెమీఱఁగ నీవసంతము ♦ వర్ణనీయముకాదె! యో
సన్నుతాంగిరో! యీధరేంద్రులు ♦ సంతసంబును బొందగన్
జెన్నుగులెక్కఁడు నాటకంబును ♦ జేసి దీవనపొందుమీ.

నటి—నాథా! తమ యాజ్ఞను శిరసావహించెదను. ఇట్టిమహానుభావులసముఖంబున వీరరసప్రధానములును కీర్తనీయములును నైననాటకంబుల నాడిన వీరిమనంబులకుఁ జాల సంతోషంబు కలుగునని యెంచెదను.

సూత్ర—కాంతా! నామనోభీష్టమును నట్లేయున్నది. నీయభిప్రాయముప్రకారము వీరరసప్రధానంబైన చినరంగారాయనాటకమును బ్రదర్శింతము. ఆకథను మీ రిదివఱకే యభ్యసించి యుంటిరిగదా?

నటి—నాథా! నాకు జ్ఞప్తి యించుక తగ్గినది. అందలి కథానాయకు లెవ్వరు?

సూత్ర—సఖీ! ఇంతలో నింతమఱపు జనించిన నెట్లగును? జగత్ప్రసిద్ధులైన పద్మనాయకకులీనులకుఁ బ్రభువరుండును రేచర్లగోత్రపవిత్రుండును, విజయనగరపురీంద్రునితో యుద్ధమొనర్చిన గోపాలకృష్ణరంగారాయనిపుత్త్రుండును నైన చినరంగారాయఁడే దీనికిఁ గథానాయకుఁడు.

ఈతనినే వేంకటరంగారాయఁడని కూడఁ బిలిచెడి వాడుకయున్నది.

నటి—అట్లయిన బాగుగనే యున్నది. ఇట్టిసభలో మనశక్తిచే వీరల మెప్పింపలేకున్నను, సంతటి వీరప్రభునిచరిత్ర మాడుటచే వారలయందలి గౌరవముచేనైన మనకును గొంతమెప్పు కలుగకపోదని తలంచెదను. నాథా! ఈ నాటకమును వ్రాసినకవి యెవరు?

సూత్ర—ఇదె వినుము.

సీ. మును పీఠికారాజ్య ♦ మును భరించిన మేటి
 ధర్మరామారావు ♦ తాత తండ్రి
యారాజ్యమున మంత్రి ♦ యై రాజుమఱఁదియై
 ధన్యుఁడౌ నచ్చయ్య ♦ తండ్రి తండ్రి
వరశోభనాద్రి య♦ప్పారావుబావ వేం
 కటరాయవర్యుండు ♦ కన్నతండ్రి
యెర్నగూడెపురాజ్య ♦ మేలెడుచెలికాని
 నేతలు తనయొక్క ♦ జ్ఞాతివరులు
ప్రభువు బొబ్బిలియువరాజు ♦ బావమఱఁది
క్రూరవ్యాఘ్ర భల్లూకముల్ ♦ ద్రుంచినాడు
విజయహంపుర లక్ష్మికి ♦ నిజవిభుండు
శూరుడల చెలికాని శ్రీ ♦ సూర్యరావు.

నటి—ఓహో! ఓ లేటిపార్వతీశ్వరకవికృతంబైన సువర్ణమాల, తారాశశాంకనాటకముల నంకితముగాఁ గొనిన యతండితండే కాఁడా? అట్లయిన దీని నాడి తీఱవలయును.

సూత్ర—అవును అట్లనేయాడుదము. అది యటుండనిమ్ము.

చ. పలుకఁగలేని పిల్లలును ♦ బల్మియు లేవఁగలేని పెద్దలున్
గులుకుమిటారిబోటులును ♦ గోటల నేలెడి పెద్దరాజులున్
గలకలలాడుచుండిరిటఁ♦ గాంచఁగ నెంతటిభాగ్యమోకదా
సెలవునుదీసికొమ్ముకడు ♦ జెల్వుగ నాటకమాడ గోమలీ!

లోనికిఁబోయి తగుపాత్రల సిద్ధపఱచుచుండుము. అదిగో! బొబ్బిలిప్రభువు చినరంగారాయఁడు విజయనగరపుఁగోటలోని చిన్నమహాలులో నేమో యనుకొనుచున్నాఁడు. నేనును బోయెదను.

(ఇరువురును నిష్క్రమింతురు.)

ఇది ప్రస్తావన.

శ్రీ

చినరంగరాయనాటకము.

ప్రథమరంగము.

(విజయనగరము కోటలోని యొక చిన్నమహాలులో బొబ్బిలి ప్రభుండైన చినరంగారాయఁడు 'ఆంషు' లో నుండి ప్రవేశించుచున్నాఁడు.)

చినరం——ఆహా! నాయదృష్ట దేవత నెంతని దూఱుదును? నేఁటి కయిదువత్సరంబులనుండి యిట్టియవస్థను బడుచుంటిని గదా! నేను రాజాములో మామేనమామగారి యొద్ద నుండఁగ మీబొబ్బిలికోట మీకిచ్చెదమని మాయోపాయమున నన్నురప్పించి విజయనగరపురీంద్రుఁ డెంతటి దారుణంబైన యకృత్యం బొనరించెను? ఇంతకును నా కరినన్న ఫలంబేమి? నాయదృష్టంబునకుఁ బరు లేమి చేయుదురు? ఏది యెట్లున్నను, ధైర్యవీర్యసాహసంబులకు నాటపట్టయిన పద్మనాయకవంశమునకు ముఖ్యపట్టణంబగు బొబ్బిలికోటలోఁ బుట్టిన నామూలంబునఁ

గదా యిట్టి పౌరుషకులంబునకు నపఖ్యాతి కలుగుచున్నదని సిగ్గగుచున్నది

సీ. ప్రఖ్యాతిఁ గాంచిన ♦ పద్మనాయకులలో
రావువారలు బహు ♦ ప్రబలు లందు
రేచర్లగోత్రులు ♦ ఱేఁడులై ప్రజలకు
నేహాని రాకుండ ♦ నేలుచుంద్రు
వీరత్వమున మించి ♦ వెన్నును జూపక
పరశురామునినైన ♦ భంగపఱతు
రట్టిప్రభులలోన ♦ నతికీర్తిగలవారు
బొబ్బిలిరావువా ♦ రబ్బురముగ
వారికులమున జనియించి ♦ వైరియింటఁ
బౌరుషము వీడి వెలనుల ♦ పరువు దీయ
బ్రదికియుండితి? నెప్పు డీ ♦ బన్నమెడలు?
నెపుడు పగదీర్తు? బొబ్బిలి ♦ నెపుడు గొందు?

అయ్యో! భూచక్రంబున బాణబలంబున గాండీవ్యాదులను, నైశ్వర్యమునఁ గుబేరునిఁ, బరిపాలనంబున దేవేంద్రునిఁ, బౌరుషదర్పముల శ్రీరామచంద్రుని బోలుదు రనంబడిన బొబ్బిలిరాజులవంశమునం బుట్టి యిట్టి నీచదశల ననుభవించుచుఁ బట్టెడుపొట్ట పోషణకై పరుని 'యాంషు' లో జీవించి మెలఁగుచుండుటకంటె నొక్కసారి మరణము నొందిన మే లని తలంచెదను.

గీ. పరునివశమున జీవించు ♦ నరునికంటె
శక్తిలేకుండ నోరు వేఁడు ♦ జనునికంటెఁ

పౌరుషము లేకయుండెడు ♦ బ్రదుకుకంటె
ఖడ్గమున మేను వాయుట ♦ ఘనముగాదె?

అయ్యో! చచ్చిన నేమిలాభము? భూలోకంబున జీవియై పుట్టుటయేకష్టము. అట్టిజీవులలో నరజన్మమెత్తుట దానికంటెఁ గష్టము. అట్టినరజన్మంబునఁ బురుషుండై పుట్టుటదుర్లభంబు. అట్టిపురుషజన్మంబునఁ బౌరుషఖ్యాతులు గల్గిన పద్మనాయకులయింటఁ బ్రభుఁడనై పుట్టి వారి ప్రఖ్యాతుల నామూలముననే చెడఁగొట్టి చచ్చిన నేమిలాభము? సాధ్యమైనంతయవకాశము గల్గిన నరజన్మమునుండి కీర్తిని మఱింత ప్రకాశింపఁజేయ నెంచవలయును గాని చేతగాని భీరువువలె నూరక చచ్చుట మేలుగాదు.

సీ. తండ్రిపగను దీర్చి ♦ ధరణీశు నొప్పించి
యింపుమై బొబ్బిలి ♦ నేలుదాఁక
వెలమవారలకీర్తి ♦ వెల్లడి చేయంగ
నింపుమై బొబ్బిలి ♦ నేలుదాఁకఁ
బద్మనాయకకుల ♦ ప్రఖ్యాతి నిలుపంగ
నింపుమై బొబ్బిలి ♦ నేలుదాఁక
రావువారలదైన ♦ చేవను జూపంగ
నింపుమై బొబ్బిలి ♦ నేలుదాఁక
నిద్రనోదునె? చత్తునే ♦ క్షుద్రభంగి?
దండ్రితాతల ప్రఖ్యాతి ♦ ధరణి నిలిపి
ప్రజలమెప్పొంది యశమును ♦ బ్రబలఁజేసి
శాశ్వతపుఁ గీర్తినిల్పెదఁ; ♦ జావఁజాల.

అయ్యో! వెఱ్ఱితలంపులే కాని చావకున్న నిచ్చటనుండి తప్పించుకొని పోవుటయెట్లు? ఒకవేళఁ బోయిన నన్నుఁ బలుకరించుటకు సేవకులుగాని మిత్రులుగాని లేరే! ఇట్టి నేను ఇంతటిరాజుతోఁ బోరాడి జయించుటయెట్లు? అలంకారమునకైనను చేతనుధరించుటకుఁ గత్తినుగాని ఖడ్గమునుగాని నాకంటఁ బడనీయకుండఁ జేసిరే? ఏమి చేయుటకును ముందు దేనిజరిగించుటకును నూహా తోఁపకున్నది.

సీ. కత్తిచే వీరల ♦ ఖండింత మనుకొన్నఁ
గలనైన నట్టివి ♦ గానరావు
బలముచే నైనను ♦ బరిమార్త మనుకొన్న
నొక్కమా టిందఱ ♦ నోర్వఁగాదు
ధనమిచ్చి మెప్పించి ♦ దాఁటుదమనుకొన్నఁ
గాసైనఁ జేతను ♦ గానరాదు
చామర్లకోటలో ♦ జగ్గమాదేవికిఁ
గబురంప నొకఁడైన ♦ గానరాఁడు
ఎటులు గనుగొన్న నాధార ♦ మేమిలేదు
పద్మనాయక సత్కుల ♦ ప్రకటకీర్తి
నావలన నంత మొందంగ ♦ నాదునుదుట
బ్రహ్మ మూఁడుపంక్తులఁ దీర్చి ♦ వ్రాసెనేమొ.

హా! దైవమా! నీవే యిటుచేయ మేమేమి సేయఁగలము? నీకే యింత దయలేక యుండిన నింకనెట్లు? అపఖ్యాతిని సంపాదించుటకే నేను నాతల్లియగు మల్లమాంబ గర్భ

మున జనియించితిఁ గాబోలు! ఆహా! వెల్మవారికి నెంతటి యవమానమును దెచ్చినవాఁడనైతిని.

ఉ. పైతృకమైనరాజ్యమును ♦ బాహుపరాక్రమమూని తెచ్చు
టో, శత్రులఁ ద్రుంచి బంధులకు ♦ సంతసమబ్బగఁ జేసివచ్చు
టో, ధాత్రిని వెల్మవారలకు ♦ ధాతవిధించెనుగాననిప్పు డీసూ
త్రముచేతఁ బూర్వులయ ♦ శోభ రమున్నిలుపంగజాలుదున్

ఈదెసకు నెవ్వరో వచ్చుచున్నటులున్నది. ఒకవేళ నీపురి రాజేంద్రుఁడైనచో నామనోభీష్టములు తెలియ నీయరాదు. తెలిసినచో నాయీప్సితములకుఁ జాలపఱకు నాటంకములు కలుగును. గనుక నేను మానమును వహించి యూరకుండెదను.

(అంతటఁ జినవిజయరామరాజు సేవకునితోఁ బ్రవేశించును.)

విజయ—(బొబ్బిలిరాజును సమీపించి) రంగారాయా! మీకు సుమారిరువది యయిదు వత్సరంబులయి యుండవచ్చును. కాన నింకఁ బెండ్లిచేసికొని సంసారసుఖము ననుభవించిన బాగుగనుండును. అదియుఁగాక వైద్యులు నీ స్థితిఁజూచి మనమువలనఁ బిచ్చి గలుగునేమోయని భయముచే నాతో విన్నవింపసాగిరి.

చినరం—(తనలో) అయ్యో! నాకుఁ బెండ్లిచేయింప నీప్రభువరున కెంతదయాళుత్వము కలిగి యున్నది! (ప్రకాశముగా) రాజేంద్రా! సంపత్సముద్రమున మునిఁగి యానందరసంబున నోలలాడెడువారికిఁ బెండ్లిలేనిచింతలుగల్గును గాని నావలె దీనుండై యెల్లబంధులను విడనాడి కంట

నీరు పెట్టుచుండెడువానికి నీవంటిధర్మాత్ములు జాలి తలంచి పెండ్లిఁజేయించిన నేమి ప్రయోజనము? అది యునుంగాక.

ఉ. భూతలనాథవంశ్యులకుఁ ♦ బుట్టువుతోడనె ధాత్రికన్యకన్
నాతిగ బ్రహ్మచేయునఁట! ♦ నాభుజశక్తిని ధాత్రికాంతనే
ఖ్యాతిగబ్రోవలేక మిముఁ ♦ గాంచఁగఁజేసిన యట్టి నన్ను నే
నాతులు గొల్చువారలిఁక? ♦ నాకిఁకఁ బెండిలియేల? చెప్పుఁడీ.

విజయ—అట్లుగాదు. నీవు చింతింపవలసినపని లేదు. నీకు సంసారసుఖమునకై కొంత సదుపాయమును జేసెదను. నీకుఁ బెండ్లికిఁదగినకన్యక లేదని విచారింపకుము. మాయింట నొకదాసి నీ కీడునను లక్షణంబునను దగియున్నది. గావున విచారింపక వివాహమును జేసికొమ్ము. నీవిష్టపడినచో నందుకుఁ దగినయేర్పాటుల కుత్తరువు చేసెదను. మునుపటివైభవంబులను బలుమాఱు దలంచుకొని చింతిలుచుండకుము.

చినరం—(తనలో) అయ్యో! నేనట్టిప్రఖ్యాతిగాంచిన బొబ్బిలి ప్రభుఁడైన గోపాలకృష్ణరంగారాయనికిఁ బుత్రుఁడనై వైరిరాజిట్టి నీచపుమాటలు పలుకుచుండ వినుచుంటిఁగదా! అయినను సమయమువచ్చువఱకుఁ ద్వరపడినఁ బ్రయోజనము లేదు. (ప్రకాశముగా) రాజేంద్రా! తాము రాజ్యమదాంధులగుటచే సంపద్గర్వంబున నెట్లు పలికినను బలుకఁగలరు.

ఉ. నాకొకకన్యకామణివి ♦ నాతిఁగఁ జేయఁ దలంపు గల్గుచోఁ
జేకొనఁజాలనంచు వినఁ ♦ జెప్పితి; గట్టిగఁ జేయు నెంతు నే

మీ కొక చెల్లెలున్న రహి ♦ మీఱఁగఁ బెండిలి కోరి చేసినన్
జేకొని కౌఁగిలించి తమిఁ ♦ జెక్కిలి ముద్దిడి మోవి నొక్కెదన్

విజయ—(కన్నులెఱ్ఱఁజేసి కోపంబుతో) ఏమి యీ వెలమవాని ప్రేలరితనము! పాముపిల్లకుఁ బాలుపోసిన చందంబున పెంచినందులకుఁ గన్నులు గానక ప్రేలుచున్నాఁడు

ఉ. కన్నులు నెత్తి కెక్కుటను ♦ గావర మెక్కఁగఁ బ్రేలఁ జొచ్చితే
చిన్నతనంబునుండి నినుఁ ♦ జేకొని ప్రోచితి నుంచుఁ గాచితిన్
బిన్నవయస్సువాఁడవయి ♦ ప్రేలితి వంతియె కాక యుండినన్
వెన్నుఁడు కావఁ బూనినను ♦ వ్రేటున ద్రుంపనె నీదు శీర్షమున్

ఇఁక నైనను శాంతము వహించి తెలివి దెచ్చుకొని మాట్లాడుము.

చినరం—అయ్యో! విజయనగరపురీంద్రా! మీపూర్వులొనర్చిన పౌరుషకృత్యములనెల్లను మఱచి యిట్టిప్రాగల్భ్యంబులు పలికిన నేమిలాభము? నేను మీ ‘యాంతష్’ లో నుంటిననియు, నసహాయుండ ననియు గర్వించితి కాబోలును. పౌరుషవంతులకు మానభంగములైన పలుకులను విన్నఁ గన్న నొక్కసారి పంచత్వం బొందుటే పరమ శ్రేయోదాయకము.

ఉ. ఆడినమాటపై నిలిచి ♦ యాహవకేళికి నెత్తిరమ్ము నీ
వాఁడిమిఁ జూడ నెంచితిని ♦ వాస్తవ మహాపురుషుండ వైనచో

విజయ—దిక్కులేకుండియు నిట్టిప్రాగల్భ్యములఁ బ్రేలుచున్నందులకు నాకు మిక్కిలి వింతయగుచున్నది.

ఓడరె మున్ను నీప్రజలు ♦ యుద్ధమునందు నాదు తాతచేఁ
గూడిన దేమొ చేటిటులు ♦ కూళతనంబునఁ బ్రేలుచుండు
[టక్

చినరం—అవును. ఇప్పుడు నాకుఁ గాకపోయిన మీకేల చేటు మూఁడును; మా బొబ్బిలిసంస్థానము పోయిన మరుచటి దినంబునుండియును మా బంధువులు మా సేవకులు పరుల పంచలఁ దిరుగాడిన ఘుంటనుండియును విజయనగర ప్రభువులును బానిసలును బురుషసింహము లగుట కేమి విచిత్రము? మీ పౌరుషాదుల నెఱిఁగిన వారెఱుంగుదురు గాని నాకేమి తెలియును?

సీ. పద్మనాయకులతోఁ ♦ బంతగించిన నీదు
తాత మాపాపయ్య ♦ ధైర్య మెఱుఁగు
వెలములతో మున్ను ♦ వీరత్వ మూని నీ
బందుగు లెఱుఁగరే ♦ పద్మకులుల
రావువారలతోడ ♦ రాపిడి పొందిన
ప్రభు లెఱుంగుదురు నీ ♦ వారు మిగుల
బొబ్బిలి తెలగాల ♦ పొంకంబు లెల్ల నీ
సేవకు లెఱుఁగుదుర్ ♦ చెప్పనేల?
అంతకును మున్ను మాతోడ ♦ నాహవంబు
చేసి చిక్కిన మీవారు ♦ చెప్పఁగలరు
వారి నెల్లర నడిగి మీ ♦ వారిఁగూడి
వెలములను నిరసించిన ♦ విశ్వసింతు.

అదియునుంగాక.

గీ. వెల్మదొరలయు క్షత్రియ ♦ వీరవరుల
శూరతలు నీవు నేనును ♦ పోరుసలుప
నిర్ణయింపంగ వచ్చును ♦ నిశ్చయముగ
ఖడ్గమునుదాల్చి వేగంబె ♦ కదలిరమ్ము.

విజయ—అక్కటా! ఎంతటివాడవయితివి! అనాథజీవి యగు నీనిం జంపించిననేమిలాభ మని యిన్నిదినంబులు పెంచినందులకుఁగాను, దిక్కులేక "తెగించినవానికి తెడ్డే లింగ" మన్నట్లు నోటికి వచ్చినట్లెల్ల ప్రేలుచుండు నిన్నుఁ బలుకరించుటచేఁ దప్పిదము నాయది గాని నీది కాదు.

ఉ. సేవకులార! మీరితనిఁ ♦ జీకటివేళను నిద్ర నుండఁగా
నేవిధినైనఁ జంపి మన ♦ యీప్సితముల్ ఫలియింపఁ జేసి నా
కావిధమెల్లఁ జెప్పుడు ర ♦ యంబుననంతట హాయిగాంతుమీ
చేవనుజూపఁగావలయు ♦ సిద్ధపడుండిదె యాజ్ఞయిచ్చితిన్.

సేవకు—రాజచంద్రమా! తమయాజ్ఞప్రకారమీరాత్రి యేజరిగించి మాపౌరుషకీర్తులతేపటిదినంబునఁ దమసన్నిధానమున విన్నవించుకొనెదము.

(అందఱు నిష్క్రమింతురు.)

శ్రీ

చినరంగరాయనాటకము.

ద్వితీయరంగము.

(చామర్లకోటనుండి కొందఱు సేవకులు ప్రవేశింతురు.)

సేవ—మారాణియగు జగ్గమాదేవి నేఁటికిఁ బదిదినంబులక్రిందట "ఓసేవకులారా! మిమ్ముఁ జిన్నతనంబునుండియు మేము పోషించుచున్నందులకు యుక్తియుఁ బౌరుషంబును జూపుసమయము నేఁడు తటస్థమైనది. మాయక్కగారిపుత్త్రుఁడైన వేంకటరంగారాయఁడు కొంతకాలము క్రిందట విజయనగరమువారి కృత్రిమప్రోత్సాహము చేఁబట్టుపడి వారి "యాంకు" లోనున్నట్లువినియున్నాము గావున మీరు మీశక్తిసామర్థ్యంబులఁ జూపి ప్రాణములకైన నాశింపక యతని నిచటికిఁ దోడ్కొని రావలయు" నని యాజ్ఞాపించుటచే వారముదినములనుండి పడరాని కష్టములఁబడుచుఁ ద్రోవనెఱుంగనివార మగుటచేఁ గనుపించినవారినెల్ల నడుగుచు నేఁటికీవిజయనగరపురంబు బ్రవేశించితిమి. దైవము మాకుఁ దోడ్పడినఁగాని యీకార్యము నెఱవేఱుటకష్టంబని తోఁచుచున్నది. దీనికిఁ గొంతయాధారముగా నిచ్చటి సేవకులను

కొనుచున్న పలుకులు విని వాండ్రచుట్టమువలెఁ గృత్రి మవేషము వేసికొని లేనిబంధుత్వములు భోగట్టాచే కల్పించుకొని వెళ్లి వాండ్రయింటనే భుజించుచుండి బొబ్బిలిసేవకుండైన సీతారాముని మూలమునఁ దప్పు నెఱవేఱునని తోఁచుచున్నది. అతఁడును నిటకే వచ్చు చున్నాఁడు.

(సీతారాముఁడు ప్రవేశించును.)

సీతా—మీతో నేను గొన్నిసంగతులు కనిపెట్టి చెప్పి తిరుగ వెళ్లి వారలయాలోచనలను మనప్రభువరునియునికియు ను గనిపట్టి వచ్చితిని. మనకార్యము తప్పక ఫలించును.

సీ. చామర్లకోటలో ♦ జగ్గమాంబాదేవి
దనయుక్కపుత్త్రుని ♦ దత్తణంబ
యచటికిఁ జేర్పంగ ♦ నాజ్ఞల నిడుటచే
నీయూరుచేరితి ♦ యిచటివార్త
వినిన నీరాత్రియే ♦ విభునాజ్ఞఁ బ్రభుఁజంప
సేవకులనుకొనఁ ♦ జెవినివింటి
నేఁటితో మనకీర్తి ♦ నీటను గలియునో
పాలఁ గలసినట్లు ♦ ప్రబల మగునో
కాన మన మిప్పుడే మన ♦ ఖడ్గములకుఁ
బదను నెక్కించుకొని మన ♦ ప్రాణములకు
నాశలను వీడి వారిని ♦ హతులఁజేసి
వేగ చామర్లకోటకు ♦ వెడలవలయు.

నేను వారలచుట్టంబువలెఁ దలవరులయింటను మెలం

గుచుండుటచే నాయొద్దవారలకు నరమరలేదుగాన నేను ముందు వాండ్రతో ఖడ్గధారినై యేఁగెదను. మీరెల్లరు ను నాయుధపాణులై ముందుగా శక్తిగుడికేఁగు త్రోవ లోనుండవలయును. కోటలో నిట్టియకృత్యములు చేయ రావఁట! అదియునుంగాక యీసంగతి బహురహస్య ముగాఁ జేయవలయు నని హేతన్నగరాధీశుని యాజ్ఞ యఁట! ఆకారణంబున నిప్పగముప్ప్రహమాత్రమే య ప్పనికి నియమింపఁబడిరి. దీనివలన మనకార్యముసుసుల భముగా నే నెఱవేర్చుకొనఁగలమని దృఢనిశ్చయుండనై యున్నాఁడను. మీరునుసంసిద్ధులరై యుండుఁడు. నేను ను బోయెదను.

(అందఱును నిష్క్రమింతురు.)

శ్రీ

చినరంగరాయనాటకము.

తృతీయరంగము.

(చామర్లకోటలో నొకమందిరమునఁ జినరంగారావుగారు ఇరువురు సేవకులతోఁ బ్రవేశింతురు.)

చినరం — ఆహా! దైవమాయ! నేను నాలుగుదినంబులక్రిందట రాత్రి నిద్రలో నుండఁగా మువ్వురు సేవకులు అకస్మాత్తుగా నాపైఁ బడి నన్నుఁ బట్టుకొని యెటకో కొనిపోవుచుండఁ ద్రోవలో నల్గురుభటులు వారిపైఁ బడి తలవరులను దుదముట్టించి యక్కడఁ బ్రక్కనే యదివఱకు సిద్ధముచేసి యున్న తురంగమును నాయొద్దకుఁ దెచ్చి "రాజేంద్రా! నేను మీతండ్రిగారియొద్ద నుండి కొలుచుచుండెడి సీతారాముండను. అతఁడు లక్ష్మణుఁడు. వీరు మీపినతల్లిగారైన జగ్గమాంబగారి భటులు. విజయనగరపురిభటులను దుదముట్టించితిమి. త్వరగా నీతురంగము నెక్కుము. ఆలసించినచో నీపురిరాజునకుఁ దెలిసిన మనకుఁ జాలవఱకుఁ జిక్కులు తటస్థించును." అని చెప్పినవెంటనే నేనును అశ్వము నెక్కి యంచెగుఱ్ఱములపై రెండుదినములకీచామర్లకోటలోనున్న మాపిన్నతల్లిగారైన జగ్గమాంబగారి

చెంతకుఁ జేరితిని. చెఱను వీడి యాత్మబంధువుల యొద్దఁ జేరుట సంతోషమే గాని యిది మరింత బాధను గలుగఁ జేయుచున్నది.

ఉ. మొన్నటిరేయి యిచ్చటను ♦ ముచ్చటమీఱఁగ నొక్కపండువర్
నన్ను గుఱించి చేసి రది ♦ నాకు ముదంబును గూర్చెఁ గూర్చినన్
జిన్నతనంబు దోఁచి మదిఁ ♦ జింతను గుందఁగఁ జేసె నన్ను; నే
మన్నన సేయఁగాఁ దగిన ♦ మానవనాథుని సూనుఁ డౌటచేన్.

ఈచామర్లకోట ప్రభువులును నేనును నెంతటిదగ్గఱబంధువులమైనను సమానకులస్థులమును సమానప్రభువులమునయి యుండుటంబట్టి యిచ్చట వీరు చేసెడి కార్యములలోఁ గొన్ని నన్నవమానపఱచుచున్నవి.

ఉ. ఈతఁడు పీఠికాపురికి ♦ నీశుఁడు బొబ్బిలిరాజు నేఁ గదా
భూతలనాథవంశ్యులము ♦ పోల్పసమానులమా యెఱింగియున్
జేతులు మోడ్చి మాభటులు ♦ చెంతను నిల్వగ నన్నుఁ జూడరీ
చేఁతలు గాంచ నామనము ♦ చింతను గుందుచు బాధ నొందెడిన్

నావలె నొక్కరీతిగా మహారాజపదవినుండి యొక్కసారి దీనభావుండై నీచపదంబున నిల్చి జీవించువారు మానవజన్మమున నుండ రని తలంచెదను.

గీ. ప్రతికిచెడ్డట్టివారల ♦ బాధ లెన్నఁ
పరము గాదనుమాటలు ♦ తథ్య మయ్యె
నాధిపత్యంబు చెడగొట్టు ♦ నధమజనులు
చచ్చుటే మేలు నావలె ♦ నొచ్చుకంటె.

దైవమా! నాకు నీవె దిక్కుగాని ఇంక నేమియుఁ దోఁ

పకున్నది. భూతదయాళుండవైన నీకు నేనెంతటిపగవాఁ
డనైతిని! నీవె యిటు చేయఁ దలిదండ్రులును బందుగు
లును లేని నన్నుఁ బ్రోచువా రెవరు?

మత్తకోకిల.

దేవదేవ! రమేశ! యెచ్చట ♦ దిక్కు గానను గావుమీ!
ప్రోవుమీ! నను మూఁడుమూర్తుల ♦ మూలకారకుఁ డీవెకా!
చావఁజాలను జీవమెంచను ♦ శక్తిలేమిని దైవమా!
నీవె కాచిన నీట ముంచిన ♦ నిశ్చయంబుగఁ గేశవా!

వాఁడుగో! పరమవిశ్వాసవంతుఁడును మాతండ్రిగారిభ
టుండును నగు సీతారాముఁడును దక్కిన సేవకులును
వచ్చుచున్నారు!

(అప్పుడు సీతారాముఁడు భటులు ప్రవేశించుచున్నారు.)

సీతారా—మాప్రభువగుండేమో గాని యీచామర్లకోట వచ్చి
నది మొదలు విచారంబుగా నుండుటయుఁ దనలోఁ దా
నేదో యోచించుకొనుచుండుటయుఁ దఱచుగా నితరు
లతో మాట్లాడకుండుటయు నవ్వులేక యెప్పుడు నెల్ల
నైనముఖముతో నుండుటయు జరిగించుచున్నాఁడని తెలి
యనయ్యెడి. ఇదంతయుఁ జూడ మనంబు వేధించుచున్నది.
అయినను మనవి చేసికొని చూచెదను. (సమీపించి)
దేవా! దండములు.

చినరం—ఏమి! సీతారాముఁడ! మీరందఱు నెప్పుడు వచ్చితిరి?

సీతారా—ప్రభూ! దేవరవారిచ్చినట్లు గుఱ్ఱములపైని బంపి వెంటనే
బయలువెడలి యతివేగమునఁ బ్రయాణించి యిప్పుడే

నేనును దక్కిన యీసేవకులును వచ్చితిమి. దేవరకుఁ
గుశలమేగద!

చినరం—ఆ. కుశలముగా కేమి? కుశలమే.

సీతా—ఏమి! దేవా! అట్లు సెలవిచ్చుచున్నారు! నేనును దేవర
యునికింగూర్చి వేఱువిధముగా విన్నాఁడను.

చ. తమరిటు చింత నొంది కడు ♦ ధైర్యము తప్పుట కేమి హేతువో
చెమటను మీరు వీడినను ♦ జెచ్చెఱఁ బ్రాణము వీడువారమౌ
మము నిటు కన్నుగప్పి తమ ♦ మాటలఁ జెప్పక యూరకుండినన్
మము భువి బ్రోచువా రెవరు ♦ మా ప్రభువర్య నీవు దక్కఁగన్.

తక్కిన సేవకులు—ప్రభూ! తామిట్లు విచారించుచున్న మాకిఁక
దిక్కెవరు?

చినరం—సేవకులారా! మీరు చెప్పినవాక్యము లన్నియు నిజ
మే యయి యుండవచ్చు. మీరు మాతండ్రిగారియొద్ద
నుండి కొలుచుచుండుటచే మీకుఁ దెలిసినంత లోకవృత్త
ము నాకెట్లు దెలియును? అయినను నాకోరిక యాశ్చర్య
కరమైనదియు విన్నవారల కెల్లరకు నాకాశమునకు
నిచ్చెనవేయుచందముగఁ గానిపించునదియును నయి
యున్నట్లు దోఁచును. నాకు మాత్రము అట్టిరీతిగాఁగాక
కష్టపడిన ఫలించు నని నమ్మిక తోఁచుచున్నది.

సీ. హైదరాబాదున ♦ కరుగంగఁ గలుగుట
నైజాముతో మైత్రి ♦ నడప నగుట
విజయనగరనాథు ♦ వెడగుగాఁ జేయుట
బొబ్బిలి మరల నేఁ ♦ బుచ్చుకొనుట

మావంశమునఁగల ♦ మర్యాద గాచుట
యంబారిపై నెక్కి ♦ యరుగుటయును
బూర్వంపుఁగోటను ♦ బోకుండఁ గాపాడి
తెలగాల భటులను ♦ దేర్చుటయును
జేయకుండఁగ నీరీతి ♦ జీవములకుఁ
బగులపంచలఁ దిరుగాడి ♦ పరువు వీడి
సాటివారలకడఁ జేయి ♦ చాపఁ జాలఁ
బ్రాణముల వీడఁజాలను ♦ బ్రతుకఁజాల.

సీతా—(తనలో) మృగపతికి గజపతి కుంభస్థలమును బగులఁగొట్టి తినుటయం దే యూహ యుండును గాని కుక్కలను నక్కలను దినుటయం దేల యుండును? (ప్రకాశముగా) రాజేంద్రా! తాము తలంచిన యూహ బహుకష్టసాధ్యమైనదని మాకుఁ దోఁచుచున్నది. అదియునుగాక తనుకు నిచ్చుటనైనను సింహాసనాధిపత్యముతప్పఁ గడను యన్నిసంగతులును బొబ్బిలికోటలో జరుగు చున్నట్లే జరుగుచున్నవి. ఇంకను దీనికే మీ రిట్లు చింతించుచుంటిరే! ఈభూవలయం బంతయు నేలినప్రభువరులు కూడఁ గట్టగుడ్డయుఁ దినుటకుఁ బట్టెడుకూడును లేక పలుపాట్లు పడిరి గాదే!

సీ. చిరకీర్తి గాంచిన ♦ శ్రీరామచంద్రుండు
సీతతో నడవులఁ ♦ జింతపడఁడె?
చక్రవర్తియు నయి ♦ సత్యహరిశ్చంద్ర
నరపతి కూటికై ♦ నలగలేదె?

నలచక్రవర్తియు ♦ నాతితో నెన్నెన్నొ
పడరానియిడుములు ♦ పడఁడె మున్ను?
ప్రఖ్యాతిగాంచిన ♦ ప్రభువర్యుఁ డెవ్వఁడుఁ
గష్టముల్ పడకుండఁ ♦ గానఁబడఁడు
తలఁప; నటుగాక మీపిన ♦ తల్లియొద్ద
వలసినన్నియుఁ గల్గియు ♦ పంతఁ గుండఁ
దగదు ప్రభువర్య! మేముండ ♦ పరిని మీకు
మీరు సుఖమున్నఁ గల్గును ♦ మేలు మాకు.

అదియునుంగాక తమరు హైదరాబాదునకు వెళ్లిన మనకార్యము మాటలమీఁదనే ఫలియించు ననుకొనుచుండిరి గాఁబోలును!

సీ. నైజాముదరి కేఁగ ♦ నచ్చియుండిరి కాని
దర్యాప్తు లుండవు ♦ దర్శనమున;
కచ్చటి సర్దారు ♦ లాదరింతురో లేదో
యధికారనుత్తత ♦ నధిప! మనల
సేవకావళిచేతఁ ♦ జెప్పింత మనుకొన్న
జ్ఞప్తి యుండునె మన ♦ చరిత మచట?
నెద్దినె నని చెప్ప ♦ నేమిదూడ యటందు
రరయిక లేమిని ♦ దురకదొరలు
గాన మీ రట కేఁగినఁ ♦ గార్య మగునొ
కాదొ యని కడుభయమగు ♦ క్ష్మాతలేశ!
యచటి దేవిడి చెంగట ♦ నధిపు లెన్నొ
దినము లుండియుఁ బనిగాక ♦ తిరుగుచుండ్రు.

చినరం—అవును. సేవకులారా! మీరు చెప్పిన దన్నియు నిజమే. అయినను నేను గష్టములకు నోర్చినదైనను దిరిగి బొబ్బిలికోటను సంపాదించుట గాని లేక ప్రాణముల విడుచుట గాని చేయవలయు నని యున్నది.

ఉ. పూనిక నేఁగి నాపురిని ♦ బూర్వపురీతిని దెచ్చి యేలుటో
కానన యేని యేగతియుఁ ♦ గాలమువచ్చుట నేవ్యయించుటో
యేనుమనంబులోన నిపు♦డీవిధి నెంచితిఁ గాన మీరునున్
మానమునిల్పఁ జూడుఁడిఁక ♦ మాటలు పెక్కులు పల్క
నేటికిన్?

సీతా—(తనలో) మనరాజేంద్రుని యూహ బాగుగానేయున్నది అయినను ఇఁక నాయన మనోనిశ్చయమెట్టిదో బాగుగ కనిపెట్టవలయును గాని లేనియెడల కొంతవఱకు పనిచేసి చేఁతగాక విడచిన నలుగురయొద్దను నగుఁబాట్లకు హేతువగును. (ప్రకాశముగా) రాజేంద్రా! తాము తలంచిన యూహ మంచిదేయయినను పడరాని కష్టములఁ బడునప్పుడును వినరానిమాటలు చెవుల విన్నప్పుడును రాజుబిడ్డఁడ వగుటచే శాంతమును నిల్పెదవో లేవోయని యింతవఱకుఁ జెప్పుచుంటిమి. మనము చేయఁబూనిన కష్టములలో రాజాశ్రయమును చేసి నెఱవేర్చుకొనుటకంటె మించిన కష్టము వేరొండు ఉండదు.

సీ. రాజాశ్రయంబున ♦ రాణింపవలెనన్నఁ
దొలుతఁ గోపంబును ♦ దోలవలయు

ప్రభుసేవ చేయంగఁ ♦ బాల్పడవలె నన్న
వేశ్యలతో నవ్వు ♦ విడువవలయు
భూపతిదరి కేఁగ ♦ బుద్ధి కల్గునయేని
మత్తుపదార్థముల్ ♦ మానవలయు
జననాథుఁ గొలువంగఁ ♦ జాలెడువారలు
కడుఁ బ్రసంగంబులు ♦ విడువవలయు
వారు తురకలు నీవును ♦ వసుధపతివి
ప్రభులయాజ్ఞను మెలఁగుచు ♦ భక్తితోడఁ
జిత్తమును నిల్పలేవని ♦ చెప్పినార
మిఱుపసమగుఁగాదె రాజ్యంబు ♦ మఱలఁగొనుట!

సామీ! మీరు శాంతము నిల్పలేరని యింతవఱకుఁ జెప్పిచూచితిమి. మీకు ముఖ్యముగా పట్టుదల కల్గియున్నచో మేముకొంత యెఱింగినవియును తనకు ముందు చేయబోవు కార్యమునకు చాలవఱకు ఆధారమును కలుగఁజేయునవియును నైన పూర్వపుసంగతులు కొన్ని మనవిచేసికొనియెదము. తనకు పట్టుదలతో నెఱవేర్చిన మనకార్యము తప్పక ఫలించునని తోఁచుచున్నది.

సీ. ప్రభువర్య! మీతండ్రి ♦ రాజ్యమేలుచు నుండ
నైజామునర్దారు ♦ నాతిమిన్న
పురిటికై తనదైన ♦ పుట్టినింటికి నేఁగ
బొబ్బిలిమీఁదుగాఁ ♦ బోవునపుడు
ప్రసవసమయమ్మాటఁ ♦ బార్థివునకుఁ [illegible]
బొబ్బిలిలో నిల్పి ♦ ప్రోచియుం[illegible]

మిచటఁ బుట్టినవాఁడే ♦ యిపుడు సర్దారుగా
నున్నవార్తను నేను ♦ మొన్న వింటిఁ

గాన మన మట కేఁగినఁ ♦ గార్య మగును
అని మనంబున సంతస ♦ మావహిల్లె
దైనమును మనపూనిక ♦ తప్పకుండ
జరుపునంచును దోఁచెను ♦ స్వామి! నాకు.

చినరం——అట్లయిన మనము ఇచ్చట చామర్లకోటలోనివారి కెవ్వరికిని తెలియకుండ నీరాత్రియే బైలుదేరి హైదరాబాదును చేరిన బాగుగనుండును. ఈసంగతి యీపురములోనివారి కెవ్వరికిని తెలియనీయరాదు. తెలిసినచో మాపిన్నతల్లిగారివలన నాప్రయాణమునకు ఆటంకములు కలుగును. ఏమరక జాగరూకులై యుండుఁడు.

(అందఱు నిష్క్రమింతురు.)

శ్రీ

చినరంగరాయనాటకము.

చతుర్థరంగము.

(హైదరాబాదు పురంబులోని యొకవీథిలో సీతారాముండును వేఱొక సేవకుఁడును ప్రవేశింతురు.)

సీతా——మనము చామర్లకోటనుండి బయలుదేరి త్రోవలో పడరానికష్టములఁబడుచు మధ్యమధ్య మజిలీలలో దిగి మార్గాయాసమును దీర్చికొనుచు నెట్లో ఈహైదరాబాదు పురమును జేరితిమి. ఆహా! ఈపురవైభవమును ఎంతని పొగడుదుము, ఈపట్టణంబును నెలదినంబులనుండి చూచినవీథినే చూచుచున్నను ఏమియుఁ దనివితీఱక యున్నది. ఇచ్చట నబాబులమేడ లేవో సర్దార్లమేడ లేవో మాకు వచ్చియు రాని హిందూస్తానీభాషయగుటచే సరిగా తెలియకున్నది. కన్నులఁ జూచి పోల్చుట కష్టముగానున్నది.

గీ. ఇతఁడు ప్రభువని బానిస ♦ యితఁ డనియు
రా జితం డని యితఁడు స♦ర్దారుఁడనుచుఁ

గోట యిది యని దీనిని ♦ పేఁట యనుచు
హైదరాబాదు పురిలోన ♦ నరయ లేము.

తుదకునొక స్నేహితునిమూలమున నిచ్చటివార్తల నెల్లఁ గనిపెట్టి నైజామువారి కోటగుమ్మముఁ జేరి సుమారు నెలదినంబులనుండి యెవ్వరితో చెప్పినను ఏమనివిన్న వించుకొన్నను మమ్ములను జూచి యెవ్వరును పలుకరింపనేపలుకరింపరు. పాదుషాలన్న పలుకులు వృథ యగునా?

సీ. చాలకాలమునుండి ♦ సమయంబు లేదన
కోన్ హై నికాలని ♦ గొణుఁగువారె
బొబ్బిలినారము ♦ ప్రోవవే యని పల్క
హంకు మాలుము నహి ♦ యనెడివారె
నైజామువారికి ♦ నజరులు పంపిన
చెల్ జావు రే యని ♦ చెప్పువారె
బొబ్బిలిలో మున్ను ♦ పుట్టినసర్దారు
నడుగ నైనై యని ♦ నుడువువారె
కన్నులను మూసి జగమేలు ♦ వన్నెకాండ్రు
మంచిచెడ్డల నెఱుఁగని ♦ మన్నెకాండ్రు
తురక లనుచునుఁ బల్కెడు ♦ నరులపలుకు
నేఁడు ప్రత్యక్ష మయ్యెను ♦ నిశ్చయముగ.

వీరిమాటలు చూచి నాకేమియు ఆశ కలుగక యున్నది. బొబ్బిలిలో మునుపు పురిటికై నిలిచిన తురకదొరసాని యొద్దకు ఆమెదాసిచే కబురంపి తిరిగి యేమి వచ్చునో యనుభయముచే బసలో కనిపెట్టుకొని యుంటిమి. ఆవర్తమానమును కనుఁగొనఁబోయినలక్ష్మణుఁడుగాని సర్దారును దర్శింపఁబోయిన మాప్రభువరుండుగాని పదిదినములైనను ఇంకనురాలేదు. ఈమహాపట్టణంబులో నెక్కడినేమి జరుగుచున్నదియు తెలియుట కడుదుర్లభముగానున్నది. అదిగో! లక్ష్మణుఁడు వచ్చుచున్నాఁడు! వానిరాక కార్యము సఫలమైనట్లే తెలుపుచున్నది.

(అంతట లక్ష్మణుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

లక్ష్మ—మిత్రమా! సీతారామ! ఏమి మనపుణ్యము!

గీ. దాసిచే వార్త పంపఁగఁ ♦ దత్క్షణంబ
కొడుకుతోఁ జెప్పి మమ్ముల ♦ విడిదికపుడె
భామ పిలిపించి మనవారి ♦ క్షేమమడిగె
గొప్పజాతికి విశ్వాస ♦ గుణము చెడునె.

ఆతరువాత మనప్రభునిసంగతుల విజయనగరప్రభుండు చేసినకృత్రిమంబును విని మల్లమ్మదేవియొక్క సంగతుల నడుగుటయు మేము చెప్పినంతనే మొదలు నఱికిన కదళీతరువువలె నేల వ్రాలి కొంతతడవునకు లేచి

గీ. బొబ్బిలిపురివార్తను చెవి ♦ నబ్బురముగ
వినినయంతనె మూర్ఛిల్లి ♦ వనిత లేచి
"బుడుత" నినుఁ గన్నఫలముగా ♦ బొబ్బిలిపురి
నధిపున కొసంగి నను బిల్వ ♦ మన్న యనుచు.

ఆహాహా! తల్లి యీమాటలు చెప్పినవెంటనే యతఁడు మమ్ములనెల్లర గౌరవించి యుచితాసనమున మనప్రభు

వరుని కూర్చుండఁజేసి మాయొక్క సంగతు లన్నియు మమ్ముల మిగుల నాసక్తితో నడిగి మాకు సరిగ భోజనాదివిధులు జరుగుచుండునట్టు లేర్పాటుచేసి మన్నించుచుండెను.

గీ. రాక్షసులలో విభీషణు ♦ సాక్షిగాను
బొబ్బిలిని గన్నసర్దారు ♦ పోల్కిగాను
బూజ్యుఁ డొకఁడైన భువిలోనఁ ♦ బుట్టకున్న
ధరణి తలక్రిందుగాకుండఁ ♦ దనరఁగలదె!

సీ. తల్లి చెప్పినమాట ♦ తనమనంబున నిల్పి
మావార్తలెల్లను ♦ మమ్ము నడిగి
పట్ట మిచ్చెడుదాఁకఁ ♦ బదికాను లోకపూట
బత్తెంబుగాఁ జేసి ♦ పగలు రేయి
ఉనికికై యొకసౌధ ♦ మొసఁగి నైజాముతో
నేస్తంబు మరిమరి ♦ నెఱయఁజేసి
బొబ్బిలి నిప్పించు ♦ పూన్కితో నుండంగ
నొకదినంబున గొప్ప ♦ యుద్ధ మొకటి
యావహిల్లుటయును నందు ♦ నపజయంబు
తురక లెల్లరు పొంది మా ♦ దొరను గూడి
యోచనలు చేయ మేము సం♦కోచపడక
యాహవంబున కనుపు మ ♦ న్మనుచు వేఁడ.

నైజాము సంతసించి మమ్ముల నెల్లర గౌరవించి మా మాటలకు ఆనందమగ్నుఁడై "మీకిష్టమువచ్చిన ఆయుధములు మొదలైనవానిని తీసికొనుఁడు. వలసినన్ని

సైన్యములను వెంటఁబెట్టుకొని మాశత్రువుల సంహరించి మాయాపదను నివర్తింపుఁడు." అనియాజ్ఞయిడుటచే మన ప్రభువరుఁడు నన్ను నిచటికనిపి తనకుతగియున్న ఖడ్గాదులను ధరియించుటకు ఆయుధశాలకు వెళ్ళియున్నాఁడు. చాలసేపైనది. ఈపాటికి తిరిగి వచ్చుచుండును. అదుగో! వచ్చుచున్నాఁడు. యుద్ధపుదుస్తుల ధరించి యిటువచ్చుచుండుటచే త్రిపురసంహారి యగు నీశ్వరునిరీతిగా కానిపించుచున్నాఁడు.

సీతా—ఆహా! ఎంతపనిజరిగినది! మాకేమియు దెలియదయ్యెను!

(అప్పుడు చినరంగారాయుఁడు యుద్ధపుదుస్తులతో ప్రవేశించుచున్నాఁడు).

చినరం—నేఁటికిఁగదా నామనోభీష్టములు నెఱవేఱినవి! ఈరాత్రినుండియు సుఖనిద్రపోయెదను.

గీ. రంగరా వనుబొబ్బిలి ♦ రాజవరుని
వంశమునఁ బుట్టియుండుట ♦ వారివలెను
ఖ్యాతి నిల్పెడుసమయంబు ♦ గల్గెనేఁడు
నాదుభాగ్యాతిరేక మె♦న్నంగఁ దరమె?

శత్రువులను గొట్టుటకు నైజామువారు అనుజ్ఞ నొసంగి చాలసేపయినది. ఇఁకను ఆలస్యమును చేయరాదు. సైన్యములును సిద్ధమై యున్నవి.

సీ. రావుకులజుఁ డైన ♦ రంగరాట్ప్రభువున
కాత్మసంజాతుఁడ ♦ నై తినేని

పౌరుషమానముల్ ♦ బ్రజ్ఞచే నిల్పెడు
పద్మనాయకవంశ ♦ బ్రభుఁడనేని
వీరపతివ్రతా ♦ విఖ్యాతి గాంచిన
మల్లమాంబయె నాకుఁ ♦ దల్లియేని
రంగవాకను గొట్టి ♦ రంగరాడ్బిరుదంబు
పోటూగ్రామాదుల ♦ బొబ్బిలిపురి
భుజబలంబున నావారు ♦ పోటూనర్చి
విజయమును బొంది తెచ్చుట ♦ నిజమయేని
యెదిరి నిలఁబడుశత్రుల ♦ మదమణంచి
బొబ్బిలిని ఖ్యాతితోడను ♦ బుచ్చుకొందు.

సేవకులారా! మీరు నాతో కలిసి రండు. మీరును బొబ్బిలిలో పుట్టినందున మీ బాహుబలంబులఁ జూపుఁడు. వారుగో! శత్రువులు! కొట్టుఁడు! నఱుకుఁడు! పొడువుఁడు!

(అందఱును నిష్క్రమింతురు.)

శ్రీ

చినరంగరాయనాటకము.

పంచమరంగము.

(నైజాము కొందఱు సర్దార్లతో ప్రవేశించును.)

నైజా—సర్దారులారా! మనతో లేనిపోనిప్రాగల్భ్యములను జెప్పి బొబ్బిలిరాజు యుద్ధమునకు నేఁగెను గాని మనకే యసాధ్యులైన శత్రువులను జయింపఁగలఁడా?

సర్దా—సాహేబేంద్రా! అట్లు కాదు. ఈపద్మనాయకవంశోద్భవులను అందఱు రాజులవలె వీలుపడదు. ఇదివఱకు అనేకతరంబులనుండి వీర లొనరించిన పౌరుషఖ్యాతులను వినియున్నాఁడను. తప్పక జయించి రాఁగలఁడని నాకు తోఁచుచున్నది.

నైజా—అట్లయిన మనముయుద్ధరంగము వెనుకవైపునుండియెటుల జరుగుచున్నదో కనుగొందము. (అని కొంచెము పరిక్రమించుచు) సర్దార్లారా! అవి యెవ్వరిమాటలు? ఆమాటలనుబట్టి చూడఁగా మనకు జయము గలుగు ననెడి యభిలాష వొడముచున్నది.

సర్దా—సాహెబేంద్రా! అవి బొబ్బిలి రంగారాయనిమాటలే!
సైన్యముల నుఱుమాడి వెన్నంటి తగులుచున్నాఁడు!

(తెరలో)

సీ. బుఱ్ఱపైఁ దగిలెను ♦ బొబ్బిలీశ్వర! నీవు
కరుణింపుమా నన్ను ♦ నరసమాన!
ప్రక్కలోఁ దగిలెను ♦ బద్మనాయకచంద్ర!
రక్షించి విడువుమా ♦ రంగరాయ!
వెన్ను విఱిగిపోయె ♦ వెలమకులేంద్రుండ!
ప్రాణదానము నిమ్ము ♦ ప్రభువతంస!
రక్తంబు హెచ్చయ్యె ♦ రావుకులోద్భవ!
శరణంటిఁ గరుణతో ♦ వరము నిమ్ము
సగము చచ్చితి మిఁక నైనఁ ♦ జంపకుండఁ
గావుమీ నన్ను రాజేంద్ర! ♦ కరుణతోడ
శరణుచొచ్చినవారల ♦ జగతి నెందుఁ
గోరిచంపరు మిమువంటి ♦ వీరవరులు.

సైజా—ఆహా! ఏమి యీయమానుషవిక్రమము! ఇఁక శత్రువులు నశించెదరని తలంచెదను. అదిగో! రంగారావును ఒంటిగ నొకగాయమైనను లేక రక్తమయంబైన దుస్తులతో వచ్చుచున్నాఁడు. మనమును ఎదురుగా నేఁగి గౌరవింపవలెను. (ముందుకు రెండడుగులు నడచి రంగారాయుని చేయిపట్టుకొని తీసికొనివచ్చి) రంగారాయా! మా సర్దారు చెప్పినమాటలును నీవు ఇప్పుడొనర్చినవిక్రమంబును సరిపోయినవి. నిన్ను కొనియాడ నాతరముగాదు.

ఉ. వింటిని మున్ను పద్మకుల ♦ వీరపరాక్రమనైపుణుల్ బళే
కంటిని నేఁటి కిచ్చటనె ♦ కన్నుల కింపగునీదుశౌర్యముం
మంటనుకోరిదూఁకియును ♦ వ్యగ్రకయుందు రెయొట్టివారలుం!
వింటను గ్రీడియైనను ద్రి ♦ విక్రముఁడైనను నీకు సాటియే?

రాజేంద్రా! ఇట్టి యమానుషవిక్రమధురంధరులైననరులు నీవు దక్కఁ నొరులు భూలోకంబున నుండరని తలంచెదను. నీబొబ్బిలికోట విజయనగరపురీంద్రుని కృత్రిమప్రోత్సాహంబున పోయినట్లు వింటిని. దానికై నీవు చింతింపకుము.

గీ. కోరుకొనుము నీకిష్టమా ♦ కోటగాని
ధనముగాని యీసైన్యంపు ♦ జనముగాని
యేనుఁగులు గుఱ్ఱములు గాని ♦ యేవియైన
నిచ్చెదను నీకు రాజేంద్ర! ♦ పుచ్చుకొనుము.

చినరం—సాహెబేంద్రా! తాము ఇంతవఱకు నన్ను శ్లాఘింపవలసిన యవసర మున్నటుల కానిపింపదు. ఇదియంతయు మీయనుగ్రహమే గాని యిందు నేనొనర్చినది యేమియు లేదు.

సీ. మీపూర్వులిచ్చిన ♦ మేటిబొబ్బిలియుండ
నితరులకోటల ♦ నియ్యనేల?
మమ్మాశ్రయించిన ♦ మత్ప్రజలుండంగ
ధనమేల? మీరిచ్చు ♦ జనములేల?
మీదయ యిట్లులుండి ♦ పెంచుచునుండంగ
నేనుఁగుల్ గుఱ్ఱాలు ♦ నింకనేల?

సకలమిచ్చినయట్లు ♦ సంతసింపఁగఁజేయ
నడుఁగు మిచ్చెద మటం ♦ చనఁగనేల?
ఇచ్చుటకు మీకుఁ గోరిక ♦ హెచ్చియున్న
నెల్లపుడు మాకు బొబ్బిలి ♦ తెల్లధ్వజము
ఢంక, నౌబత్తు, మునుపటి ♦ డాలు, కత్తి,
రాజబిరుదంబు జరుగంగ ♦ వ్రాసి యిమ్ము.

సైజా——(తనలో) విజయనగరపురీంద్రుఁడు తన్ను తనవారిని ఎన్ని బాధలు పెట్టినను తనకోట పేరస్తనైనను తలంపలేదు. గొప్పజాతివారికి కొద్దిగుణము లేల పుట్టును! (ప్రకాశముగా) రాజేంద్రా!

గీ. ఇచ్చితిని నీవు కోరిన ♦ వెల్ల నిపుడు
శాశ్వతంబుగ జరుగంగ ♦ సన దిదె కొను
నిన్ను సింహాసనంబున ♦ నిల్పుదాఁక
సైన్యములు గొన్ని కొనిపొమ్ము ♦ సౌఖ్యమగును.

(అందఱును నిష్క్రమింతురు.)

శ్రీ

చినరంగరాయనాటకము.

షష్ఠరంగము.

(విజయనగరపురీంద్రునిసభ.)

విజయ——మంత్రిశేఖరా! మనవిశాఖపట్టణమండలంబునమమ్ము మించిన ప్రభువులు లేరని తలంచెదను.

గీ. పాలకొండను బొబ్బిలి ♦ పార్థివులను
మన్నె రాజుల నెదిరించు♦చున్న దొరలఁ
గొట్టి వారలవైన యూ♦కోట లెల్ల
వశముగాఁ గొంటి మమ్మెన్న ♦ వారు గలరె?

ఇందఱును గొట్టియు బొబ్బిలివా రున్నంతవఱకు 'మన్నె సుల్తాను' అనుబిరుదుతో విజయనగరపుఁగోటను ఏలుచుంటిమే గాని యొకనాఁడయినను వారు మాకుస్వస్థత గలుగనీయక మాకు లోఁబడినరాజుల నెల్లరను ప్రోత్సాహముచేసి పురికొల్పుచు ప్రక్కలోని కత్తివలె మమ్మెన్నియో బాధలు పెట్టిరి. అట్టి బొబ్బిలివారి కోటనుగొట్టిన దినంబునుండియే కదా సరియైననిదుర కంటికి వచ్చుచున్నది. ఈసంవత్సరారంభముననే పనకోటలో నున్న చినరంగారాయని జంపింప యత్నింప మనతలవరులను నఱికి యారాత్రియే రంగారాయఁడు ఎట్టులుదాఁగెనో తెలియకున్నది. అతనివలన నేమియుపద్రవములు తిరిగి తటస్థించునో యని భయ మగుచున్నది.

దౌవా—(ప్రవేశించి) రాజేంద్రా! మనచారులు ఇరువురు కడు నలసటతో దేవిడీయొద్ద నిలువఁబడి యుండిరి. ఏదో గొప్పవింతను వారు కనిపెట్టి వచ్చినట్లు వారిముఖచిహ్నములను జూచిన కానిపించుచున్నది.

విజయ—వేగముగా నీవు పోయి వారలను శీఘ్రముగా నిచటికి తీసికొని రమ్ము.

(దౌవారికుఁడు చారులతో తిరిగి ప్రవేశించును.)

చారు—రాజేంద్రచంద్రమా! మేము నలుదిక్కులను తిరిగియచ్చటచ్చటివింతలు కనిపెట్టుచుండగా, సముద్రముగట్టు నతిక్రమించి లోకములనెల్ల ముంపఁ జనుదెంచుచున్నదనురీతిగా నెవరిదో శత్రుసైన్యము మనకోటను ముట్టడించుటకు వచ్చుచున్నది. ఇదివఱకు తా మొనరించిన యనేకయుద్ధములు చూచితిమిగాని యింతటి సైన్యంబు నేను ఎచ్చటను జూచియుండలేదు.

విజయ—మంత్రిశేఖరా! ఆసైన్య మెవరిదై యుండును? అంతటిసైన్యముతో మనము యుద్ధముచేయు టెట్లు? నాకేమియును తోఁచకున్నది. దీనికి నేదైన యుపాయము నీ వాలోచింపకపోయినచో మనకోట నిలువఁబడునో నిలువఁబడదో యని భయమగుచున్నది.

మంత్రి—రాజేంద్రా! తాము అంతగా నడలవలసినయవసరము లేదు. మనల మించి వచ్చినప్పుడు సంధిచేసికొనెడియుపాయము ఉండనేయున్నది. చారులారా! మీరు పోయి ఆసైన్యము లెవ్వరివో? ఆరాజెంతటి బలశాలియో యెట్టివీరుఁడో కనుఁగొని రండు!

(చారులును దౌవారికుఁడును నిష్క్రమింతురు.)

విజయ—ఆహా! ఏమి చిత్రము!

(దౌవారికుఁడు తిరిగి ప్రవేశించును.)

దౌ—రాజేంద్రా! ఎవ్వఁడో యొక సేవకుండు మనసింహద్వారమునొద్ద నిలువఁబడి 'నేను బొబ్బిలిరంగారావుగారి రాయబారిని. మీరాజుతో చెప్పుఁడు.' అని వచించుచున్నాఁడు. ఇతని ముఖచిహ్నముఁ జూచిన మనకోటనెల్ల నొక్కమాఱు మ్రింగివేయురీతిగా కానిపించుచున్నాఁడు.

విజయ—తోడ్కొనిరమ్ము. మంత్రిశేఖరా! ఇదివఱకు మనము బొబ్బిలిరాజుల నెల్లర నశింపజేయ నీతం డెవఁడో తోఁపకున్నది. ఒకవేళ మనతలవరులను జంపి పాఱిపోయిన చినరంగారాయఁడు కాఁడు గదా? అతఁడేయైనచో మనమీఁద నున్నకోపముచే నేమి జరిగించినను జరిగింపఁగలఁడు. పూర్వము ఇతనికోటను ముట్టడించినప్పుడు నాల్గువేలసైన్యముతో నితని తండ్రి మననలుబదివేలసైన్యమును తగిలి తగిలి విడిచినాఁడఁట! అతనిపుత్రుఁడే యగుటచే నింతటిసైన్యముతో వచ్చిన మనము బ్రతికి యుండుట యెటులో తోఁపకున్నది.

మంత్రి—దేవా! దేవర అంతగా విచారింపవలసిన పని లేదు. ఒకవేళ చినరంగారాయఁడే యైనచో తనబొబ్బిలికోటను ఒక్కదానిమాత్రమే కోరునుగాని అక్రమప్రవర్తకులవలె మనకోటకై యాశింపఁడు.

(అంతట దౌవారికుఁడు బొబ్బిలి రంగారావుగారి రాయబారియైన సీతారామునితో ప్రవేశించును.)

సీతా—రాజేంద్రా! అభివాదనము.

గీ. బొబ్బిలిపురంపుబెబ్బులి ♦ నిబ్బరమున
మిమ్ముఁ జేరంగ విధియించి ♦ మీకు గొన్ని
నీతివాక్యముల్ చెప్పంగ ♦ నేర్చి నన్నుఁ
బంప వచ్చితి సెలవైనఁ ♦ బలుకువాఁడ.

విజయ—బొబ్బిలివారి రాయబారివగు నీకేమిభయము? మీప్రభువరుండేమని సెలవిచ్చెనో చెప్పుము. వినగోరి యుంటిని.

సీతా—రాజేంద్రా! మాప్రభువరునివచనంబుల నేఁజెప్పుచు న్నాఁడను. ఆతఁడు తనవాక్యములుగాఁ దమతో నీవిధం బుగాఁ బలుకు మనెను. పూర్వమున మీరు మేము ఏచుఱియుండగా మీకు శక్తిలేక ఫ్రాంచి బుస్సీని మాపై లేనికొండెములు చెప్పి సాహాయ్యార్థము దెచ్చి కొని యన్యాయపుఁ ద్రోవను బొబ్బిలికోటను స్వాధీన పఱచుకొనిరి. మేము అటుల అన్యాయపుఁద్రోవను యుద్ధమునకు చోరమని చెప్పు మని మఱియు నిట్లు సెల విచ్చెను.

సీ. మాసొత్తు గావున ♦ మాబొబ్బిలిని మాకు
విడిచి పోవుట మీకు ♦ విధియె యనుము
మాచరస్వములెల్ల ♦ మా కొప్పగించుటే
మీకిదియాజ్ఞగా ♦ మించు ననుము

తెల్లజెండాయును ♦ దేవిడిగంటయుఁ
దెచ్చి యిచ్చుట మీకుఁ ♦ దెలివి యనుము
ఢక్కాదులైనమా ♦ డంబంబులెల్లను
బ్రతిమాలి యిచ్చుటె ♦ పాటి యనుము
ఇందులకు మాఱుగా వచియించునేని
'నీదు సైన్యంబుతోఁ గూడ ♦ నిలువ' మనుము
ఇల్లలకుఁ ద్రోవ నిర్మించి ♦ యెల్లియుద్ధ
మునకు రమ్మని చెప్పు మా ♦ జనవరునకు.

సీ. హైదరుజంగుతో ♦ నపవాదములఁ జెప్పి
ధనమిచ్చు సమయంబు ♦ దాఁటె ననుము
బుస్సితోఁ గొండెముల్ ♦ బొబ్బిలిపైఁ జెప్ప
పూర్వంపువేళలు ♦ పోయె ననుము
తురకల ముందుంచి ♦ దొంగయుద్ధముసేయు
నడవడులెల్లను ♦ నడచె ననుము
కల్లమాటలఁ జెప్పి ♦ తెల్లవారిని దెచ్చు
విధ మెల్ల నాఁడె ♦ వెడలె ననుము
కోటలోఁ బెండ్లి సందడి ♦ మాట లెఱిఁగి
దొంగపోటున వచ్చుటల్ ♦ తొలఁగె ననుము
సాహసంబును జూపంగ ♦ సమయ మనుము
విజయనగరేంద్రసభ కేఁగి ♦ వినఁగ నీవు.

విజయ—ఇంక నేమైనఁ జెప్పెనా?

సీతా—

ఉ. వీరపరాక్రమంబున్నను ♦ వీరనృపాలుఁడవైన నిన్ను నేఁ
బోరున గెల్వఁగల్గియును ♦ బొబ్బిలియొక్కటె కోరుకొంటచే.

నీరసభావ మెంచకుము ♦ నీదుగృహంబునఁ గొన్ని నాళ్లు లిం
పారఁగ నారగించుటను ♦ బార్థివ! నీపురిఁ గొట్ట మానితిన్.

అదియునుం గాక

గీ. నేను న్యాయంపుఁద్రోవను ♦ నీకు మేలు
గోరిచెప్పితి దీనను ♦ గోపమొదవి
యుద్ధమే నీకు వేడ్కయే ♦ సిద్ధముగను
విజయనగరంబునుండియు ♦ వెడల నడఁతు.

అని వక్కాణింపుమనెను.

విజయ—(మంత్రితో జనాంతికముగ) మంత్రిశేఖరా! పాకము ముదిరినచ్చినది. ఏమి జరుగునో తోఁపకున్నది. ఇఁక నే విధినైనను మాప్రాణంబులను మాకోటను కాపాడవలయును.

మంత్రి—(జనాంతికముగ) రాజేంద్రా! నీ వడలకుము. నేనొనర్చెడుసంగతుల కెల్లను నీకిష్టంబుగా లేకుండినను కష్టమున కోర్చి శాంతమును వహించిన మనకోటయు మన ప్రాణములును మనకుఁ దక్కును.

విజయ—(జనాంతికముగ) ఏవిధంబుననైనను ప్రాణంబుల నిల్పఁజూడుము. నీవు చేయుమన్నటులెల్ల నొనర్చెదను.

మంత్రి—(జనాంతికముగ) అట్లయిన మనము రంగారాయని బ్రతిమ్మాలుకొని యతనికోట నతనికిచ్చి సింహాసనాసీనునిఁ జేసిన మనకేహానియు రా దని తలంచెదను. మఱియు బొబ్బిలిసేవకునితో మేమేమియు నెఱుంగ మనియు

కలసికొనుటకు రా నుద్యుక్తులమై యుంటి మనియు తన్ను బొబ్బిలి కభిషిక్తుని జేసెద మనియుఁ జెప్పుమనుము.

విజయ—(బొబ్బిలిరంగారాయని రాయబారితో)

సీ. క్ష్మాతాతచేసిన ♦ మంతనంబుల నెల్ల
మే మెఱుంగమి నీవు ♦ మితిని దప్పి
మమ్ము దూషింపంగ ♦ మరియాదగా దను
మీకోట మీకిచ్చి ♦ మేముకూడ
బొబ్బిలిపురి వచ్చి ♦ ముదమునఁ దోడనె
పట్టభద్రుని జేసి ♦ ప్రజలనిచ్చి
తనకోర్కెలను దీర్చి ♦ తగ మేము మాపురి
కేఁగువార మటంచు ♦ నెఱుఁగ జెపుము
మిమ్ముఁ గలియంగ నిప్పుడే ♦ మేముకూడ
వచ్చుచుంటిమి యనుము మీ ♦ ప్రభువుతోడఁ
బరఁగ మీపురి మీకిచ్చు ♦ భాగ్యమబ్బె
ననుచు నే నెంతొ సంతోషి ♦ నైతి ననుము.

ఓయి బొబ్బిలిరాయబారి! నీవెనువెంటనే మేమును బొబ్బిలికి ప్రయాణోన్ముఖులమై వచ్చుచుంటిమి. నీవు ముందేఁగి మీరాజు తొందరపడకుండునట్లు మావినయవిధేయతలు దెల్పుము.

(అందఱును నిష్క్రమింతురు.)

శ్రీ

చినరంగరాయనాటకము.

సప్తమరంగము.

(బొబ్బిలిరంగారావుగారు ప్రవేశింతురు.)

చినరం—నైజామువారిసర్దారులారా! మనరాయబారివెళ్ళి చాలసేపయినది. ఇంకను రాకుండుటకు కారణమేమో తెలియకున్నది. వారేవియైన ఆటంకములు కలుగఁజేసిరేమో!

సర్దార్లు—రాజేంద్రా! ఈసరికి వచ్చుచుండును. అభ్యంతరములు కలుగఁజేసి తమకోపమునకు తామే నిప్పుపెట్టుకొనియెదరా? అదిగో! ఆవైపునుండి నడచుకొనివచ్చుచున్నవాఁడు మనరాయబారివలె కానిపించుచున్నాఁడు. వాని ముఖచిహ్నముఁ జూడఁగా సంతోషమును సూచించుచున్నది.

(అంతట రాయబారియైన సీతారాముఁడు ప్రవేశించును.)

సీతారా—రాజచంద్రమా! అచ్చటివింతల నేమని విన్నవించుకొందును. నేను తాము సెలవిచ్చిన పలుకులు నుడివిన వెంటనే విజయనగరేంద్రుని సభవారెల్లరు సింహస్వ

ప్నమును గన్న గజంబులరీతిని వెల్లనైన ముఖములతో నేనుచెప్పిన మాటలకెల్ల విధేయులై సునలను బొబ్బిలితోడ్కొని పోయెద మనియు మిమ్ములను బొబ్బిలికి అభిషిక్తులఁ జేసెదమనియు మాతండ్రిగారు చేసినమంతనంబుల నెల్ల మఱవవలసిన దనియు వినయవిధేయతలతోఁ జెప్పిరి. వారును ఈసరికి వచ్చుచుందురు.

(అంతట విజయనగరపువారి భటుఁడు ప్రవేశించును.)

వి. భ—(వినయపూర్వకముగా నమస్కరించి) దేవా! మా రాజుగారు దేవరదర్శనమునకై యిచ్చటికి విచ్చేసియుండిరి.

(అంతట రంగారావుగారు ఎదురుగా నేఁగి విజయనగరప్రభువును తోడ్కొనివచ్చి యిరువురు నుచితాసనంబులపైఁ గూర్చుండుదురు.)

విజయ—రంగారాయా! నీమహిమ నెఱుంగనివాఁడనై నేఁ జేసినయపకృతు లెల్ల నుపకృతులుగా భావించి నన్నానందింపఁ జేయుము.

చ. మునుపటివైరమెంచుచును ♦ మూఢుఁడనై నిను బాధపెట్టితిన్
నిను నొకరాత్రి చంపుమని ♦ నేరముచేసితి బుద్ధిలేమిచే
మనమున వాని నెంచకుము ♦ మానితభూరియశోవిలాస! యో
జననుత! రంగరాట్ప్రభుఁడ ♦ సాగుదమింకను నీపురిన్ గనన్.

చినరం—ఇందు మీరు చేసిన దేమున్నది? నాపూర్వజన్మపుణ్యమున నాకట్టిపాటు లభించినది.

గీ. మీరు చేసిన దేమి? యో ♦ మేదినీశ!
నాదు పూర్వభవంబు నం ♦ దేదియేని
పాపమును జేసితిని దాని ♦ ప్రతిఫల మిదె
మిషలె యివిగాని యజువ్రాఁత ♦ మించగలమె?

మనము ఇచ్చట మసలినచో బొబ్బిలిపురంబు చేరుట కాలస్యమగును. త్రేపటిదశమినాఁటికే మనము చేరుకొనవలయును.

(అందఱును నిష్క్రమింతురు.)

శ్రీ

చినరంగరాయనాటకము.

అష్టమరంగము.

(బొబ్బిలికోటలోని సింహాసనము.)

(విజయనగరరాజు రంగారాయని చేయిపట్టుకొని సింహాసనము చెంతకుఁ గొనిపోయి సింహాసనమునఁ గూర్చుండఁ బెట్టును. సీతారాముఁడు, లక్ష్మణుఁడు మొదలగు సేవకులు వారిచెంత నుందురు.)

విజయ—

ఉ. ఏలుము శాశ్వతంబుగ మ♦హీశ్వరులెల్లను నిన్ను మెచ్చఁగన్
దోలుము శత్రురాజులను ♦ దొల్లికిరీటివలెన్ బలారె! నిన్
బోలినవారు లేరనఁగ ♦ బొబ్బిలి కెంతయు ఖ్యాతి తెమ్ము నీ
మేలిగుణంబులెన్నఁగను ♦ మిక్కిలి నిల్పుము నీదుకీర్తులన్.

సభవారు—

చ. జయమగు నీకు రంగపతి! ♦ శాశ్వతకీర్తులు గల్గుచుండఁగన్
జయమగు రావువంశనృప♦చంద్రమ! సద్యశ! నీకునెప్పుడున్

జయమగు బొబ్బిలీంద్ర! నినుఁ ♦ జంద్రుఁడు సూర్యుఁడు గా
చుచుండఁగన్ [గన్.

జయమగుఁ గేశవాదులును ♦ సంతసమిచ్చుచుఁ బ్రోచుచుండఁ

రంగ—సీతారామా! లక్ష్మణా! విశ్వాసవంతులగు భృత్యులనఁగా మీరేయని చెప్పవచ్చును. మీ ప్రభువును సింహాసనముపైఁ గూర్చుండఁబెట్టువఱకును మీరుపొందిన కడగండ్లను వక్కాణింప నలవిగాదుగదా! మీనడవడి యెంతయుఁ బ్రశంసనీయము.

సీతా—చిత్తము ప్రభూ! ఏలిక యిట్లుపలుకుట మాకనుగ్రహముగదా!

రంగ—నైజామువారికిని మాపిన్నతల్లిగారికిని వెంటనే యీ శుభవర్తమానము చేయువలయును.

సీతా—చిత్తము. చిత్తము.

విజ—పద్మనాయకకులవతంసమా! రంగరాయా! సర్వసౌఖ్యంబులు నొనఁగూడినవిగదా! ఇంక మీ కేమి కావలయును?

రంగ—విజయనగరాధిపా!

తే. గీ. తొంటివైరంబు విడిచి మి ♦ త్రులయి మీరు
మాపురికి వచ్చి ప్రమదంబుఁ ♦ జూపు చుండ్రి
కష్టదివసంబు లేఁగి సౌ ♦ ఖ్యదివసంబు
లెసఁగె రాజ్యంబు నబ్బె నిం ♦ కేమి వలయు?

అయిన నిట్లగుఁగాక!

గీ. పృథివి సర్వసస్యాఢ్యయై ♦ వెలయుఁగాక!
జనుల కీతిబాధలు లేక ♦ సంతతంబు

సౌఖ్యమబ్బెడుఁగావుత! ♦ జలదచయము
మేలివర్షంబులిచ్చుచు ♦ మించుఁగాత! (నిష్క—౧.)

గద్య. ఇది శ్రీపద్మనాయకకుల సహస్రపుత్ర బాలమిత్ర, చెలికానివంశ పయఃపారావార రాకాకైరవమిత్ర, వేంకటరాయసుపుత్ర, వేంకటసూర్యరాయప్రణీతం బగు చినరంగరాయనాటకము సంపూర్ణము.

చెన్నపురి : 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1923.

ఆంధ్ర గ్రంథములు

	ప్రతి 1.కి రూ.	అ.
ఆంధ్ర భారతము, పద్యకావ్యము:—		
ఆది, సభాపర్వములుగల సంపుటము	2	4
ఆరణ్యపర్వము ,, ...	2	4
విరాటోద్యోగపర్వములు ,, ...	2	4
భీష్మద్రోణపర్వములు ,, ...	2	4
కర్ణశల్యసౌప్తిక స్త్రీపర్వములు	2	4
ఆనుశాసనిక అశ్వమేధ ఆశ్రమవాస మౌసల మహాప్రస్థానిక స్వర్గారోహణపర్వములు గల సంపుటము	2	4
ఆదిపంచకము, ఒకటేసంపుటము	6	8
యుద్ధపంచకము ,, ...	4	4
శాంతిసప్తకము ,, ...	4	4
ఆంధ్ర భారతవిమర్శనము, మల్లాదిసూర్యనారాయణశాస్త్రి	0	8
శకుంతలాపరిణయము, కృష్ణకవికృతము	0	12
శృంగార శాకుంతలము, పినవీరభద్రకవిది	0	12
తెనుఁగుసమస్యలు, చక్కనికూర్పు	0	2
భాస్కరరామాయణము, చక్కనికూర్పు	4	0
కృష్ణరాయవిజయము, కుమారధూర్జటిది	0	8
లంకావిజయము (రావణదమ్మీయము), సటీక, పిండిప్రోలు లక్ష్మణకవికృతము	1	4
డిటో కాలికోబైండు	1	8
నిర్వచనోత్తరరామాయణము, సాధారణప్రతి	0	12
రంగనాథరామాయణము, ద్విపద, చక్కనిక్రొత్తకూర్పు	3	8

	ప్రతి 1-కి రూ.	అ.
ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజప్రణీతము, చక్కనికూర్పు, కాలికోబైండు	2	4
గోపీనాథరామాయణము, 2 సంపుటములు, శ్రీమద్రామాయణమునకు సరియైనపద్యము, కవనముమిక్కిలిసొంపు పీఠిక అతివిపులము	5	8
ఆంధ్రశ్రీమద్రామాయణము జనమంచి. శేషాద్రిశర్మకృతము (అచ్చగుచున్నది)		
మొల్లరామాయణము, చిన్నసైజు, పెద్దక్షరములు	0	10
అచ్చతెనుగురామాయణము, శుద్ధప్రతి	1	4
డిటో కాలికోబైండు	1	10
ఆంధ్ర భాగవతము, పోతనామాత్యప్రణీతము, ఇదివఱకు ముద్రితమైన ప్రతులకన్న అన్నివిధముల బాగుగనున్నది	6	0
డిటో అత్యుత్తమప్రతి, రెండువాల్యములు	8	0
ప్రభావతీప్రద్యుమ్నము, క్రొత్తకూర్పు	0	10
మార్కండేయపురాణము, మారనకృతము	1	12
డిటో కాలికోబైండు	2	2
వసుచరిత్ర విమర్శనము, శ్రీచినసీతారామస్వామిశాస్త్రికృతము, అత్యద్భుతములగు క్రొత్తవిషయము లనేకము లిందుగలవు	1	0
మనుచరిత్ర, సటీక, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారివ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాకితములమీఁద స్ఫుటమైన అక్షరములతో చక్కగ ముద్రించియున్నారము	2	0
వసుచరిత్ర, సవ్యాఖ్యానము, చక్కనికూర్పు....	3	8

	ప్రతి 1-కి రూ.	అ.
ఆముక్తమాల్యద, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారివ్యాఖ్యానముతో మేలుకాగితములమీఁదచక్కఁగ మరల ముద్రించియున్నారము	3	8
హరిశ్చంద్రనలోపాఖ్యానము, సటీక, పీఠిక విపులము	2	8
కళాపూర్ణోదయము, దళసరికాకితములు	2	4
రాఘవపాండవీయము, సటీక, చక్కనికూర్పు	2	4
శృంగారనైషధము, శ్రీనాథకవిది, క్రొత్తకూర్పు	1	0
డిటో కాలికోబైండు	1	6
కాశీఖండము, చక్కనిక్రొత్తకూర్పు	1	8
డిటో కాలికోబైండు	1	12
కవికర్ణరసాయనము, మాంధాతచరిత్ర	1	8
డిటో మేలుప్రతి, కాలికోబైండు	1	14
హరవిలాసము	0	12
డిటో కాలికోబైండు	1	2
సారంగధరచరిత్రము, చేమకూర. వేంకటకవికృతము	0	10
నరసభూపాలీయము, అట్టబైండు	0	10
డిటో మేలుప్రతి, కాలికోబైండు	1	0
విజయవిలాసము, చేమకూర వేంకటకవి	0	8
డిటో కాలికోబైండు	0	12
రంగరాయచరిత్ర, దిట్టకవి నారాయణకవి ప్రణీతము	0	8
డిటో కాలికోబైండు	0	12
రామాభ్యుదయము, అయ్యలరాజు, రామభద్రకవిది	1	4
డిటో కాలికోబైండు	1	10
నిరంకుశోపాఖ్యానము, రుద్రకవికృతము	0	6
నీలాసుందరీపరిణయము, కూచిమంచి తిమ్మకవికృతము	0	4

	ప్రతి 1-కి రూ.	అ.
శివలీలావిలాసము, కూచిమంచి తిమ్మకవికృతము	0	6
పారిజాతాపహరణము, సాధారణప్రతి	0	8
డిటో మేలుకాకితములు, చిన్నసైజు, క్రొత్తకూర్పు	0	8
హరిశ్చంద్రోపాఖ్యానము, శంకరకవిప్రణీతము	0	12
డిటో మేలుప్రతి, కాలికోబైండు	1	2
అనిరుద్ధచరిత్ర, కనుపర్తి. అబ్బయామాత్యప్రణీతము	0	8
డిటో కాలికోబైండు	0	14
విక్రమార్కచరిత్ర, జక్కకవిప్రణీతము	1	4
డిటో కాలికోబైండు	1	10
భోజరాజీయము, అనంతామాత్యకృతము	1	2
రామరాజీయము	0	12
తారాశశాంకవిజయము, చక్కనికూర్పు	0	12
డిటో కాలికోబైండు	1	4
బసవపురాణము, పిడుపర్తి. సోమనాథప్రణీతము	2	4
హంసవింశతి, నారాయణామాత్యప్రణీతము	0	14
డిటో కాలికోబైండు	1	4
చెన్నబసవపురాణము, పాపకవికృతము	1	2
పంచతంత్రము, నారాయణకవికృతము	0	12
డిటో కాలికోబైండు	1	2
సీతారామాంజనేయసంవాదము, సటీక, అనేకనూతనాంశములు చేర్చి చిన్నసైజున ముద్రించినారము. టీక, వివరణము మిక్కిలివిపులము. ఈవఱకు ప్రకటితమైనప్రతులకన్న బాగుగనున్నది. సాధారణప్రతి	2	8
డిటో మేలుప్రతి కాలికోబైండు	3	8
ఆంధ్రబ్రహ్మాండపురాణము	5	0

		5	ప్రతి 1-కి రూ/.
జైమినిభారతము, అశ్వమేధపర్వము, చక్కనికూర్పు		1	0
డిటో కాలికోబైండు	....		6
నృసింహపురాణము, ఎఱ్ఱాప్రెగ్గడ, క్రొత్తకూర్పు		0	12
డిటో కాలికోబైండు	....	1	2
వైశ్యపురాణము	....	1	4
ఉత్తరహరివంశము, నాచనసోమనాథకృతము		1	8
రుక్మాంగదచరిత్ర, ఏకాదశీమాహాత్మ్యము	....	0	10
డిటో కాలికోబైండు	....	0	14
బిల్హణీయము, చక్కనికూర్పు	....	0	8
వైజయంతీవిలాసము ,,	....	0	
రుక్మిణీపరిణయము, శుద్ధప్రతి	....	0	8
రసికజనమనోభిరామము	....	0	12
డిటో కాలికోబైండు	....	1	0
రాజశేఖరవిలాసము	....	0	8
డిటో కాలికోబైండు	....	0	14
సహస్రకంఠరామాయణము	....	0	14
శ్రీనాథుని వీథినాటకము	....	0	2
ఆంధ్రలలితోపాఖ్యానము	....	1	8
సులక్షణసారము, సటీక	....	0	10
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, టీకానుక్రమణికాసహితము	....	0	12
డిటో కాలికోబైండు	....	1	0
అనంతుని ఛందము, ఛందోదర్పణము	....	0	14

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

2620

2620

2620

END OF
TITLE